క్లుప్తంగా

నరేందర్‌రెడ్డిని గెలిపించండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మాసాగర్‌వద్ద గల కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీహామీని నెరవేరుస్తుందని చెప్పారు. నరేందర్‌రెడ్డికి మొదటి ఓటువేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, నాయకులు వీరేష్‌గౌడ్, పోచాగౌడ్, ఫారూక్, సలావొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, పండ్లు అందజేత



మగ్దుంపూర్ అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న మహేశ్‌గౌడ్

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శివ్వంపేటలో పీఎంజీ టీం ఏర్పాటు చేసిన 46 కేజీల కేక్‌ని ఆయన కట్ చేశారు. మగ్దుంపూర్‌లోని బేతాని ఆశ్రమంలోని మానసిక దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. శివ్వంపేటలో దుర్గమ్మ ఆలయం వద్ద లక్ష 16 వేల సొంత నిధులతో మహేశ్‌గుప్తా ఏర్పాటు చేసిన షెడ్డుని ప్రారంభించారు. ప్రయోగ్‌రాజ్ మహా కుంభమేళా నుంచి తెచ్చిన పవిత్ర నది జలాలను గ్రామంలోని ప్రతీ ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ శ్రేణులు కృష్ణారావు, రమాకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనర్సయ్య, రాములుగౌడ్, వెంకటేష్, శేఖర్‌గౌడ్, పవన్‌గుప్తా, అశోక్, రాజేందర్, కొండల్, త్రినేష్, భూమేష్, కృష్ణాగౌడ్, ఖదీర్, రాజు, విఠల్, తదితరులు ఉన్నారు.

దుర్గమ్మ జాతర ప్రారంభం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన దుర్గమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం పోతరాజు గావు, బండ్లు, బోనాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందిస్తున్న రాజిరెడ్డి

నర్సాపూర్: పట్టణానికి చెందిన సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఆయన బుధవారం ఎల్‌ఓసీ అందజేశాడు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నుంచి అవసరమైన ఆర్థికసాయం మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు హరీశ్ తదితరులు ఉన్నారు.

108 పని తీరు భేష్



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న హరిరామకృష్ణ

కొండపాక(గజ్వేల్): 108 అంబులెన్సు సిబ్బంది పనితీరు బాగుందని సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ హరిరామకృష్ణ కితాబిచ్చారు. బుధవారం 108 అంబులెన్స్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ మందులు వాడుతున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు 108 అంబులెన్స్‌పై ఉన్న నమ్మకాన్ని మరింతగా బలపడేలా సేవలందించాలని కోరారు. చికిత్సను అందించడంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ పని తీరు ప్రశంసనీయమని చెప్పారు.



చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ శివాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

శంభో శివ శంభో

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఆలయాలు సర్వాంగ సుందరంగా అలంకరించబడి, శివనామస్మరణతో మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి స్వామివారికి మారేడు దళాలతో ప్రత్యేక పూజలు చేసి, అభిషేకాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు సాయంత్రం స్వామి వారిని దర్శించుకున్నాక విరమించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



నర్సాపూర్ శివాలయంలో స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



చిన్నశంకరంపేట(మెదక్): సోమేశ్వరాలయంలో..



నర్సాపూర్: గొల్లపల్లి ఆలయంలో..



టేక్మాల్ రామలింగేశ్వరాలయంలో ..



మనోహరబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో..



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట ఆలయంలో..



రామాయంపేటలో..



శివ్వంపేటలో ఉమా మహేశ్వరస్వామి



పెద్దశంకరంపేట(మెదక్): గొట్టిముక్కులలో..

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

రామాయంపేట(మెదక్): ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రామాయంపేటలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్ర ఎమ్మెల్సీకి సంబంధించి 750 మంది ఓటర్లు, టీచర్స్ ఎమ్మెల్సీకి సంబంధించి 81 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వాహణ నిమిత్తం పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. బూత్‌ల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ గ్రేస్‌బాయి తెలిపారు. బుధవారం స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నిక జరుగుతుందన్నారు. ఎస్‌ఐ.శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు తమ ధృవపత్రాన్ని వెంట తీసుకొని రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఆర్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండలంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అన్నారు. మాసాయిపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రాలను బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వెల్దుర్తి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 20, మాసాయిపేట మండలంలో 17 ఓట్లు, పట్టభద్రులకు సంబంధించి వెల్దుర్తి మండలంలో 341, మాసాయిపేట మండలంలో 188 ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది సాయంత్రం ఆయా కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లను తహసీల్దార్ కృష్ణ పర్యవేక్షించారు.



రామాయంపేట పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది, అధికారులు



పెద్దశంకరంపేటలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

8 మంది ఓటర్లకు నలుగురు అధికారులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఎనిమిది మంది ఓటర్లకు నలుగురు పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. కాగా కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ఇక్కడ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 8 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీకి 489 మంది ఓటర్లు ఉన్నారు. రెండు పోలింగ్ కేంద్రాలకు పీఓలు, ఓపీఓలు, పోలీసులు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని విధులు నిర్వహిస్తున్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డీఓ

కౌడిపల్లి పోలింగ్ కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్‌డీఓ మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి వేర్వేరుగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు, సౌకర్యాలను పరిశీలించారు. అధికారులకు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక అధికారులను ఆర్‌డీఓ ఆదేశించారు.



కౌడిపల్లి ఉన్నత పాఠశాల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పీఓ, ఏపీఓ

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్(తూప్రాన్): ఎన్నికల కోసం మనోహరాబాద్ పోలింగ్ కేంద్రానికి సిబ్బంది చేరుకున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడారు. సిబ్బందికి, ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఎన్నికలలో మండలం నుంచి 356 మంది గ్రాడ్యుయేట్, 33 మంది టీచర్లు తమ ఓటర్లు ఉన్నారని తెలిపారు.

కొపోల్ ఆలయ అభివృద్ధికి కృషి

ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొప్పోల్ దేవాలయానికి బీటీ రోడ్డు మంజూరైందని త్వరలో పనులు పూర్తి చేస్తామన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, పోలీస్ క్యాంపు, రెవెన్యూ క్యాంపులను పరిశీలించి జాతర ముగిసే వరకు ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్ రెడ్డి, శంకరయ్య, పరమేశ్వర్‌డ్డి, రాయిని మధు, నాయకులు నారాగౌడ్, సంగమేశ్వర్, సుభాష్‌గౌడ్, పెరుమాండ్లగౌడ్, రాజేందర్‌గౌడ్, సాయి రెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులున్నారు.



కొప్పోల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

జాతరకు ఏర్పాట్లు పూర్తి

మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించే జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సాయంత్రం ఆలయ ఆవరణ చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగిస్తుంటారు. వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఈ జాతరకు హాజరవుతారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, ఎస్‌ఐ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

నీటి కోసం కాలనీవాసుల కష్టాలు

సరఫరా కాని భగీరథ నీరు,
పనిచేయని మోటార్

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో కొన్ని నెలల నుంచి నీటి కోసం కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో రక్షిత మంచినీటి ట్యాంకుకు మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతున్నప్పటికీ, అంతర్గతంగా పైప్‌లైన్‌లో ఇబ్బందులు తలెత్తడంతో ఇళ్లకు పూర్తిస్థాయిలో నీరు సరఫరా కావడం లేదు. నీటి ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులు దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని అక్కడికి కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వీరభద్ర ఆలయ సమీపంలోని సింగిల్ ఫేజ్ మోటార్ పాడైపోవడం, దాన్ని సైతం మరమ్మతులు చేయించట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



నిరుపయోగంగా మినీ ట్యాంక్, (ఇన్‌సెట్‌లో పాడైపోయిన సింగిల్ ఫేజ్ మోటార్)

సెల్ టవర్ ఎక్కి యువకుడు హల్‌చల్

- భూమి అమ్మితే డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన
- నార్సింగి మండల కేంద్రంలో ఘటన

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో బుధవారం ఉదయం భరత్ అనే యువకుడు జాతీయ రహదారి పక్కన సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. పోలీస్‌లు వచ్చి ఫోన్ చేసి సముదాయించగా తన బాధను వెల్లడించారు. తాను ఎకరం 19 గుంటల భూమిని రియల్ వ్యాపారికి రూ.30 లక్షలకు విక్రయించగా, ఇప్పుడు అందులో కొంత లావాని భూమి ఉందనే సాకుతో డబ్బులు ఇవ్వడంలేదన్నారు. ఆ డబ్బులతో అప్పులు తీర్చాలనుకున్నానని తెలిపాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో అప్పులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నానని, తనకు చావే శరణ్యమని వాపోయాడు. భూ సమస్యను పరిష్కరించి డబ్బులు చెల్లించేలా మాట్లాడాదామని చెప్పడంతో యువకుడు సెల్ టవర్ పైనుంచి దిగాడు. పోలీస్‌లు యువకుడికి కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



సెల్‌టవర్‌పై యువకుడు

పండుగ వేళ అధరహో..

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. పండుగ సందర్భంగా ఉపవాసదీక్ష చేపట్టిన ప్రతీ ఒక్కరు పండ్లు తిని. దీక్ష విరమిస్తారు. దీంతో పండ్ల వ్యాపారులు ఒక్కసారిగా ధరలను పెంచారు. అరటిపండ్లు డజన్ రూ. 80 నుంచి రూ 100 విక్రయించారు. దీంతో పాటు వాటర్ మిలన్ సైజును బట్టి రూ. 100కు పైగా విక్రయిస్తున్నారు. ద్రాక్ష రూ. 100కిలో, సంత్రాలు, పైనాపిల్, దానిమ్మ అలా అన్నింటి ధరలను పెంచారు.



కౌడిపల్లిలో పండ్ల దుకాణం వద్ద జనం



రంగంపేట పండ్ల దుకాణం వద్ద విక్రయాలు

క్రీడల్లో యువత సత్తా చాటాలి



క్రీడాకారులకు జర్సీలు అందజేసిన సీఐ లతీఫ్, స్వామి

తొగుట(దుబ్బాక): గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని సీఐ లతీఫ్ సూచించారు. మండలంలోని ఎల్లారెడ్డిపేటలో శివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ ఎంపీటీసీ వెలుపుల స్వామి నిర్వహించిన క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ క్రీడలు నిర్వహించి యువతను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. క్రికెట్ పోటీల్లో 8జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ 10వేలు, ద్వితీయ బహుమతి రూ 5వేలు నగదు 27న సీఐ చేతుల మీదుగా అందజేస్తామని తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

బెజ్జంకి(సిద్దిపేట): ఆర్‌వీఎంబీపీ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓపెన్ గు ఆల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం బెజ్జంకిలో ప్రారంభించారు. ఈ టోర్నీలో విన్నర్ జట్టుకు రూ.లక్ష, రన్నరప్ జట్టుకు రూ.50 వేలు నగదుతో పాటు షీల్డులు అందిస్తామని అకాడమీ కమిటీ తెలిపింది.

ప్రాణాంతకమని తెలిసినా పట్టించుకోరా..?

- మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

హవేళిఘణాపూర్(మెదక్): అపరిశుభ్రమైన నీటిని సేవిస్తే ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదని హవేళిఘణాపూర్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోని పెద్ద ట్యాంక్ నుంచి చిన్న ట్యాంకు ద్వారా గ్రామానికి మంచినీటిని సరఫరా చేస్తుంటారు. ఆ ట్యాంకును చాలా రోజులైనా అధికారులు శుభ్రం చేయించడం లేదు. దీంతో అపరిశుభ్రమైన నీటిని సరఫరా చేస్తున్నారని, ఈ నీటిని సేవిస్తే ఏదైనా జరుగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ నీటిని కనీసం ఇతర అవసరాలకు వాడుకోలేని విధంగా దుర్వాసన వస్తుందని వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, అధికారులు స్పందించి మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించి ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని కోరుతున్నారు.



ట్యాంకు ద్వారా సరఫరా చేస్తున్న అపరిశుభ్రమైన నీరు

నీరు, మజ్జిగ ప్యాకెట్‌ల పంపిణీ



జాతరలో వాటర్ బాటిళ్లను పంపిణీ చేస్తున్న భారతీ సిమెంట్ అధికారులు

పాపన్నపేట(మెదక్): ఏడుపాయల జాతరలో బుధవారం భారతీ సిమెంట్ ఆధ్వర్యంలో భక్తులకు నీరు, మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ చేసినట్లు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్)ఎంసీ.మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా భారతి సిమెంట్ ఆధ్వర్యంలో మజ్జిగ, వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తూ భక్తుల దాహం తీరుస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కంపెనీ ఏవీపీ కొండల్‌రెడ్డి, చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్ కుమార్, టెక్నికల్ మేనేజర్ కే.సునీల్, సీనియర్ అధికారి(టెక్నికల్) వడ్ల శ్రీకాంత్, డీలర్లు పాల్గొన్నట్లు చెప్పారు.